క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్



చెక్కు అందజేస్తున్న కేఎల్లార్

తుక్కుగూడ: ముఖ్యమంత్రి సహాయనిధి పథకంతో పేదలకు మేలు చేకూరుతోందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్లార్ మాట్లాడుతూ.. అర్హులంతా సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెక్కులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ



రంగారెడ్డి జిల్లా కోర్టు ఎదుట ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

ఎల్‌బీనగర్: ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు శుక్రవారం రంగారెడ్డి కోర్టు ఎదుట తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన టూరిస్టుల ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. ఆ కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ర్యాలీలో కార్తీక్, రామచందర్‌రావు, రంగారావు, రమేష్, అనసూయ, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఈదురు గాలులకు నేలకొరిగిన నర్సరీ షెడ్

మొయినాబాద్‌రూరల్: మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో నర్సరీ షెడ్డు ఈదురు గాలులు, భారీ వర్షానికి నేలకొరిగింది. దీంతో నర్సరీలోని మొక్కలు పాడయ్యాయి. సంబంధిత అధికారిని వివరణ కోరగా ఈ నర్సరీని ఇక్కడ నుంచి ఎన్నేపల్లికి తరలిస్తున్నామని చెప్పారు.

పాడిపశువులతో ఆర్థికాభివృద్ధి

పశువైద్యాధికారి దేవిరెడ్డి



పశువులకు టీకా వేస్తున్న డాక్టర్ దేవిరెడ్డి

మొయినాబాద్‌రూరల్: పాడి రైతులు పశువులను జాగ్రత్తగా పోషించుకున్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పశువైద్యాధికారి దేవిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాకారంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గేదెలకు, ఆవులకు టీకా వేసి మాట్లాడుతూ పాడి రైతులు వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ రవి, రైతులు, పశువైద్య అధికారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు



అక్రమ నిర్మాణాలను తొలగింపజేస్తున్న అధికారులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్లలో కొందరు అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం గ్రామస్తులు సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో అధికారులు స్పందించారు. శుక్రవారం ఎంఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి పోలీసుల సహకారంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నెంబర్ 130లోని ప్రభుత్వ స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిసి జేసీబీ సాయంతో తొలగించామన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉచితంగా 'అంతిమ యాత్ర'

చివరి మజిలీ కష్టాలకు పురపాల సంఘం అడ్డుకట్ట వేసింది. తమవారి పార్థివ దేహాన్ని వైకుంఠ ధామాలకు తరలించేందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన కార్పొరేషన్.. కొత్తగా అంతిమ యాత్ర రథాలను అందుబాటులోకి తెచ్చింది.

- తీరిన ఆఖరి మజిలీ కష్టాలు
- కొత్తగా వైకుంఠ రథాల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



కొత్త వైకుంఠ రథాలు

బడంగ్‌పేట్: మున్సిపల్ కార్పొరేషన్‌లో గ్రామ పంచాయతీలుగా ఉన్న బాలాపూర్, వెంకటాపూర్ నాదర్‌గుల్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ, కుర్మల్‌గూడ, గుర్రంగూడ, మామిడిపల్లి, బాలాపూర్ పార్ట్‌లను 2013లో నగర పంచాయతీ పేరుతో ఏర్పడిన బడంగ్‌పేట్‌లో విలీనం చేశారు. గ్రామాలుగా ఉన్నప్పుడే ప్రతి పంచాయతీకి శ్మశానవాటికలు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం బడంగ్‌పేట కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందింది. జనాభా ప్రాతిపదికన 32 డివిజన్లుగా విభజించి పాలన కొనసాగిస్తున్నారు. 370కి పైగా కాలనీలు ఉన్నాయి. జనాభా రెండు లక్షలకు చేరింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఎవరైనా చనిపోతే.. ఆ పార్థీవ దేహాన్ని శ్మశాన వాటికకు తరలించేందుకు వాహనాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

అప్పు చేసి..

ఆదాయంలో రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉన్న కార్పొరేషన్‌లో అంతిమ యాత్ర కష్టాలు తీవ్రమయ్యాయి. ఎవరైనా కాలం చేస్తే.. వారివారి బంధువులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్పొరేషన్‌లో వైకుంఠ రథాలు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు. కేవలం వైకుంఠ ధామానికి తీసుకువెళ్లేందుకు రూ.15 వేల నుంచి 20 వేలు చెల్లిస్తున్నామని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయంలో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు చెప్పలేనివి. అప్పు చేసి అంతిమ యాత్ర చేయాల్సివస్తోందని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో అంతిమ యాత్రను ఉచితంగా నిర్వహించేందుకు కార్పొరేషన్ అధికారులు కొత్తగా రెండు వాహనాలు కేటాయించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటికి పంపిస్తాం



అంతిమ యాత్ర ఉచితంగా నిర్వహించేందుకు వైకుంఠ రథాలను ఏర్పాటు చేశాము. బంధువుల్లో ఎవరైనా చనిపోతే ఈ నంబర్ 9849175575కు సమాచారం ఇవ్వండి. వాహనాన్ని ఇంటికి పంపిస్తాం. ఏ శ్మశాన వాటికలో అంతిమ సంస్కారాలు చేయాలనుకుంటున్నారో.. అక్కడి వరకు వాహనం తీసుకెళ్తుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకోండి

– పి.సరస్వతి, కమిషనర్



లేమూరులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న లబ్ధిదారులు, నాయకులు

పేదలకు అండగా ప్రభుత్వం

- విడతల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి

కందుకూరు: కాంగ్రెస్ ఎల్లప్పుడూ నిరుపేదలకు అండగా ఉంటుందని.. అందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలే నిదర్శనమని పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాణాప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎం.హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకుడు డి.శ్రీధర్‌ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లేమూరులో హౌసింగ్ డీఈ బిక్కునాయక్, ఏఈ వెంకటేశ్వరరావు సమక్షంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆర్థిక స్థోమత లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంతో మేలు జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్‌కు ప్రత్యేకంగా లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇచ్చిన మాట మేరకు ఆరు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, విడతల వారీగా అందరికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎం.ఇంద్రారెడ్డి, ఎం.భాస్కర్, జి.దేవేందర్, ఎండీ రహీమ్, ఇందిరమ్మ లబ్ధిదారులు జి.పద్మరాణి, పార్వతమ్మ, సోహైల్, దర్శన్, అండాలు, సాయిబాబా, నాయకులు పవన్‌రెడ్డి, మధూకర్‌రెడ్డి, కృష్ణ, దర్శన్, లక్ష్మయ్య, రాములు, రాజభూషణం, గణేశ్, స్వామి, జంగయ్య, ఈశ్వరయ్య, జగన్, సురేష్, రాజు పాల్గొన్నారు.

నేదునూరులో..

నేదునూరులో ఇందిరమ్మ పథకంలో మంజూరైన ఇళ్లను పంచాయతీ కార్యదర్శి రాజేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎ.పుష్పదర్శన్, పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్.పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ పి.యాదిరెడ్డి, మాజీ ఉప సర్పంచులు జి.ప్రభాకర్ రెడ్డి, బి.శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, సభ్యులు ఎ.బాలయ్య, జి.సంజీవరెడ్డి, ఎం.నాగరాజు, మంజుల, నాయకులు బి.సురేష్, జి.సురేందర్‌రెడ్డి, బి.భాస్కర్, జి.మాధవరెడ్డి, ఏ.సంజీవ, ఎండీ సల్మాన్, ఏ.జగన్, చంద్రారెడ్డి, సాయిలు, శ్రీరాములు, కరీంబేగ్, ఎన్.శ్రీరాములు, పాండు, భిక్షపతి, జంగయ్య, నరసింహ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పార్వతమ్మ, వెంకటమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

సబితారెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి



మహేశ్వరం: మాట్లాడుతున్న అరవింద్ శర్మ

కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యేను విమర్శించే అర్హత లేదు

మహేశ్వరం: నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సబితారెడ్డిని విమర్శించే అర్హత కాంగ్రెస్ నేత దేప భాస్కర్‌రెడ్డికి లేదని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డిదే అన్నారు. కాంగ్రెస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ మంత్రులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభిస్తున్నారని ఎద్దేవా చేశారు. సబితమ్మను విమర్శించే కాంగ్రెస్ నేతలు నియోజకవర్గానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆనందం, శివగంగ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నవీన్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్, నాయకులు కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు దురదృష్టం

తుక్కుగూడ: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డిపై కాంగ్రెస్ నాయకుల విమర్శలు దురదృష్టకరమని మాజీ కౌన్సిలర్ రవినాయక్, బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు శామ్యేల్ రాజు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. హామీలు అమలు చేయడంకాక ప్రతిపక్ష ఎమ్మెల్యేపై ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు.

'ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకోం'

బడంగ్‌పేట్: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి చేసిన అభివృద్ధితోనే నియోజకవర్గం సుభిక్షంగా ఉందని.. ఆమెను టార్గెట్ చేస్తూ దేప భాస్కర్‌రెడ్డి విమర్శలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అలవి కాని హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని విమర్శించారు. అబద్ధాలతో రాజకీయాలు చేయడం దేప భాస్కర్‌రెడ్డి మార్చుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే సబితారెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపిస్తాం.. కాంగ్రెస్ వచ్చిన తర్వాత నియోజకవర్గానికి తీసుకువచ్చిన నిధులు, అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక ప్రతిపక్ష ఎమ్మెల్యే అని అన్నారు. సబితమ్మను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మీర్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు కామేష్‌రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ, జంగారెడ్డి, దీప్‌లాల్ చౌహాన్, సాజిత్, రామ్ నర్సింహగౌడ్, సుదర్శన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులున్నారు.

బాలిక అదృశ్యం

చంచల్‌గూడ: ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిన ఓ బాలిక తిరిగి రాలేదు. ఈ ఘటన శుక్రవారం మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాకుత్‌పురాలో నివాసం ఉండే కుమారి సోఫియా బేగం(16) స్థానిక పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. గురువారం ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. వివిధ ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో యువతి కుటుంబ సభ్యులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంజన్న జాతరలో అన్నదానం

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్‌లోని త్రినేత్ర ఆంజనేయస్వామి ఆలయంలో మూడు రోజుల నుంచి సాగుతున్న జాతర శుక్రవారం ముగిసింది. చివరి రోజు సామ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో మురళీకృష్ణ, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆలయ పూజారి దీన్‌దయాల్, హేమంత్‌త్రీవేది, ముద్దగౌని చంద్రకాంత్, నాగరాజుగౌడ్, బాలరాజు, మహేష్, నారాయణ తదితరుల పాల్గొన్నారు.

పరామర్శ

షాద్‌నగర్‌రూరల్: పట్టణానికి చెందిన కొమ్ము వెంకన్నబాబు కుమారుడు డాక్టర్ మహర్షి బలవన్మరణానికి పాల్పడిన నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మాజీ చైర్‌పర్సన్, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాంద్ర విశాల శ్రవణ్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమస్యలుంటే పరిష్కరించుకోవాలి.. క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం సరి కాదన్నారు. డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబ సభ్యులు దుఃఖ సాగరంలో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ మహర్షి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

షాబాద్: బాధిత కుటుంబానికి తమ సంఘం అండగా ఉంటుందని లక్ష్మరావుగూడ కురుమ సంఘం అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మరావుగూడ గ్రామంలో కిష్టమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులకు కురుమ సంఘం తరుపున రూ.10వేల ఆర్థిక సాయం అందించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమ సంఘం సభ్యులకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కుమార్, శ్రీశైలం, నర్సింలు, సంఘం నాయకులు తదితరులున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా శనివారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ ఫర్హత్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ గొరెల్లి లక్ష్మీగణపతి ఫీడర్ల పరిధి కాలనీల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, 11కేవీ ఎల్‌బీనగర్, సిరీస్, ఇందిరానగర్, హనుమాన్‌నగర్ సాయినగర్ ఫీడర్ల కింది కాలనీల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు, 11కేవీ గౌటేటి ఫంక్షన్‌హాల్, మోహన్‌నగర్, ఆర్‌కేపురం ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలగనుందన్నారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మీర్‌పేటలో..

మీర్‌పేట: మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని లెనిన్‌నగర్ ఏఈ విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ జనప్రియ ఫీడర్ పరిధిలోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ, అయోధ్యనగర్ న్యూ, ఓల్డ్, జనప్రియ మహానగర్ అన్ని బ్లాకుల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11కేవీ బడంగ్‌పేట ఫీడర్ పరిధి హుడాకాలనీ, లెనిన్‌నగర్, రైతుబజార్, గండారెడ్డికాలనీ, భీష్మానగర్, సాయినగర్, సాయిగోకుల్ నివాస్‌లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నామని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా 11కేవీ సీఎంఆర్ ఫీడర్ పరిధి రామిడిహిల్స్, బీఆర్‌ఆర్ కాలనీ, విశాఖనగర్, సీఎంఆర్ కాలనీ, సీవైఆర్‌కాలనీ, వైఎస్ఆర్‌నగర్, రాజీవ్ గృహకల్ప, శ్రీమారుతీనగర్, వసంతవిహార్, సప్తగిరికాలనీ, చంద్రవిహార్‌కాలనీ, మారుతీనగర్‌లో ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు, 11కేవీ ప్రశాంత్‌హిల్స్ ఫీడర్ కింద సౌభాగ్యలక్ష్మీనగర్, షిర్డీనగర్, శేషాద్రినగర్, కాకతీయకాలనీ, మల్లారెడ్డి కాలనీ, సాయిబాలాజీ టౌన్‌షిప్, సీతాహోమ్స్ ఫేజ్– 3, నవయుగ ఎన్‌క్లేవ్, సాయికృష్ణ ఎన్‌క్లేవ్‌లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, 11కేవీ తిరుమలనగర్ ఫీడర్ పరిధిలో తిరుమలనగర్, వినాయకహిల్స్ ఫేజ్– 1,2,3, స్వేచ్ఛనివాస్‌లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతో డెంగీకి చెక్



ఎల్‌బీనగర్: డెంగీ అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎంటమాలజీ సిబ్బంది



మన్సూరాబాద్‌లో.. మాట్లాడుతున్న కార్పొరేటర్

ఎల్‌బీనగర్: డెంగీ వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజలు, ప్రభుత్వం, ఆరోగ్య సంస్థలు కలిసి పని చేయాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డు నుంచి చింతలకుంట వరకు ఎల్‌బీనగర్ సర్కిల్ ఎంటమాలజీ, అధికారులు, సిబ్బంది శుక్రవారం నిర్వహించిన ర్యాలీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ జ్వరం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తే దోమలతో వ్యాప్తి చెందే ఈ వ్యాధిని నివారించవచ్చని పేర్కొన్నారు. దోమల స్వైరవిహారం లేకుండా ఉండేందుకు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డెంగీ కారణంగా జ్వరం, తలనొప్పి, వాంతులు, చర్మంపై దద్దుర్లు వంటివి వ్యాప్తి చెందుతాయని, వెంటనే ప్రజలు అప్రమత్తంగా ఉండి సమీపంలోని వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజీ అధికారి మాధవరెడ్డి, సహాయ ఎంటమాలజీ అధికారులు రవీంద్రారెడ్డి, రాంబాబు, మణి, నాయకులు రఘువీర్‌రెడ్డి, యాదగిరి, వేణు, ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్లకు చెందిన ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

డెంగీ రహిత నగరం..

మన్సూరాబాద్: పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుకుంటే డెంగీ వ్యాధి వ్యాప్తిచెందకుండా నియంత్రించవచ్చని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి స్పష్టంచేశారు. జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డు నుంచి చంద్రపురికాలనీ కమ్యూనిటీహాల్ వరకు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించి, కాలనీ కమ్యూనిటీహాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి శనివారం డ్రై డేగా పాటించాలన్నారు. డెంగీ రహిత నగరంగా మార్చడం అందరి బాధ్యత అన్నారు. ఎంటమాలజీ అధికారులు మాధవరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, చంద్రపురికాలనీ, సూర్యోదయకాలనీ, సరస్వతినగర్‌కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్: యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్ర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: వీధి కుక్కల నియంత్రణకు నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వీధి కుక్కల సమస్యలు పెరుగుతున్నందున జంతువుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతున్నామన్నారు.

పార్కులో శంకుస్థాపన

పట్టణ పరిధి ఆర్‌టీసీ కాలనీలో పార్కులో పిల్లలకు ఆడుకునేందుకు ఆట వస్తువుల ఏర్పాటు కోసం చేపట్టే పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ.8లక్షల మున్సిపల్ నిధులతో పార్కులో ఆట వస్తువులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సునీత, నాయకులు చెన్నయ్య, తిరుపతిరెడ్డి, జమ్రుత్‌ఖాన్, శాంతమ్మ, సుధీర్, బస్వం, ఇబ్రహీం, కృష్ణారెడ్డి, శ్రీశైలంగౌడ్, గంగిరెడ్డి, విష్ణుమూర్తి, జయప్రకాశ్, వర్షగౌడ్, సాయికృష్ణ, శేఖర్, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

షాద్‌నగర్‌రూరల్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అన్నారంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇల్లులేని నిరుపేదలకు పక్కా ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హులందరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణం డబ్బుల కోసం ఏ అధికారి చుట్టూ తిరగాల్సిన అవసరంలేదని, అధికారులే మీ వద్దకు వచ్చి బిల్లులు చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం డబ్బులు నేరుగా ఖాతాలోకే వస్తాయని, ఇల్లు మంజూరైన ప్రతిఒక్కరూ నిర్మించుకోవాలని కోరారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించండి

షాబాద్: సర్దార్‌నగర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ మధుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం సరికాదన్నారు. రైతులు తక్కువ ధర అమ్ముకుంటూ నష్టపోతున్నారని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, చంద్రయ్య, నర్సింహులు, సత్యంగౌడ్, కృష్ణ, చంద్రకళ తదితరులున్నారు.



ఈ రోడ్డుకు మోక్షమెప్పుడో..?

చైతన్యపురి: అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైనేజీ లైన్ వేసేందుకు తవ్విన రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేయకపోవడంతో అధ్వానంగా తయారైంది. కంకరతేలి, గుంతలు పడి రాకపోకల సమయంలో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చైతన్యపురి డివిజన్‌లోని సాయినగర్ కాలనీ నుంచి సత్యనారాయణపురం మీదుగా చైతన్యపురి కాలనీకి వెళ్లే రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. పైప్‌లైన్ పనులు పూర్తయ్యి ఏడాది దాటినా మరమ్మతులు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దారి మీదుగా నిత్యం వందలాది ద్విచక్రవాహనాలు, కార్లు, డీసీఎం, లారీలు రాకపోకలు సాగిస్తుంటాయి. నూతన రోడ్డు వేసేందుకు నిధులు మంజూరైనట్లు అధికారులు చెప్పినా పనులు ప్రారంభించలేదని అంటున్నారు. సుమారు కిలోమీటర్ మేర రహదారి పూర్తిగా పాడై మట్టి రోడ్డును తలపిస్తోందని అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి త్వరగా రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.